|| ధర్మో రక్షతి రక్షితః ||

# లహరి

( ఆధ్యాత్మిక - సామాజిక దినపత్రిక )

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

Spot Speed NEWS

సత్యం
సేవ
సంస్కారం
సమాజ శ్రేయస్సే
మా ధ్యేయం

శనివారం, 12 సెప్టెంబర్ 2026 | www.tmedia.net.in | పేజీలు : 4 | ధర : ₹ 5/-



గోవిందా! గోవిందా!

శ్రీనివాస కటాక్షం మన అందరిపై ఉండాలి

## శ్రీ వెంకటేశ్వర స్వామి కలియుగ ప్రత్యక్ష దైవం

శ్రీ వెంకటేశ్వర స్వామి హిందూ ధర్మంలో కలియుగ ప్రత్యక్ష దైవంగా, శ్రీమహావిష్ణువు యొక్క స్వరూపంగా భక్తులచే పూజింపబడే ప్రముఖ దేవుడు.

- **మరో పేర్లు:** శ్రీనివాసుడు, బాలాజీ, వేంకటాచలపతి, గోవింద, తిరుపతి తిమ్మప్ప.
- **అర్థం:** 'వేం' అనగా పాపాలు, 'కట' అనగా తొలగించేంది. భక్తుల కష్టాలు మరియు పాపాలను తొలగించే ఈశ్వరుడు.
- **ప్రధానాలయం:** ఆంధ్రప్రదేశ్ లోని తిరుమల తిరుపతి వేంకటేశ్వర ఆలయం ప్రపంచంలోనే అత్యంత ప్రముఖ మరియు ధనిక పుణ్యక్షేత్రాలల్లో ఒకటి.
- **దేవేరులు:** శ్రీదేవి, భూదేవి మరియు పద్మావతి అమ్మవారు.

## శ్రీ కపిలేశ్వరాలయంలో ఘనంగా లక్ష కుంకుమార్చన



తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం శ్రీ కామాక్షి అమ్మవారికి శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలోని మండపంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, శ్రీ సరస్వతి అమ్మవారు, శ్రీ కామాక్షి అమ్మవార్లను కొలువుదీర్చి కుంకుమార్చన నిర్వహించారు. ముందుగా కలశస్థాపన, గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశారాధన చేశారు. ఈ సందర్భంగా కుంకుమతో అమ్మవారికి అర్చన చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీమతి నాగరత్న, ఏఈఓ శ్రీ సుబ్బర రాజు, సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, ఇతర అధికారులు, అర్చకులు, వివేక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేటి పంచాంగం
### (12 సెప్టెంబర్ 2026, శనివారం)



| | |
|---|---|
| సంవత్సరం | : శ్రీ పరాభవ నామ సంవత్సరం |
| ఆయనం | : దక్షిణాయనం |
| ఋతువు | : వర్ష ఋతువు |
| మాసం | : భాద్రపద మాసం (శ్రావణ మాసం ముగిసి) |
| పక్షం | : శుక్ల పక్షం |
| వారం | : స్థిర వాసర (శనివారం) |

**ముఖ్యాంశాలు (తిథి, నక్షత్రం, యోగం)**

| | |
|---|---|
| తిథి | : శుక్ల పక్ష పాడ్యమి (ఉదయం 07:46 వరకు, తదుపరి విదియ) |
| నక్షత్రం | : ఉత్తర ఫల్గుణి (మధ్యాహ్నం 12:55 వరకు, తదుపరి హస్త) |
| యోగం | : శుభ యోగం (మధ్యాహ్నం 03:09 వరకు) |
| కరణం | : కంమష్నన |

**అశుభ సమయాలు (వర్జ్యం, దుర్ముహూర్తం)**

| | |
|---|---|
| వర్జ్యం | : ఉదయం 08:22 నుండి ఉదయం 09:57 వరకు |
| దుర్ముహూర్తం | : ఉదయం 08:29 నుండి ఉదయం 09:18 వరకు |

## ఈ రోజు విశేషాలు

### 1. ఆధ్యాత్మిక/కారణ విశేషాలు (భారతదేశం)

- **సామవేద ఉపాకర్మ:** బ్రాహ్మణ సమాజంలో సామవేదాన్ని అనుసరించే వారికి అత్యంత పవిత్రమైన ఉపాకర్మ రోజు.
- **భాద్రపద మాస ఆరంభం:** అమాంత క్యాలెండర్ ప్రకారం ఈ రోజు పవిత్రమైన భాద్రపద మాసం ప్రారంభమౌతుంది.
- **రెండవ శనివారం:** ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మరియు బ్యాంకులకు అధికారిక సెలవు దినం.
- **ఐక్యరాజ్యసమితి దక్షిణ-దక్షిణ సహకార దినోత్సవం:** ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించేందుకు ప్రతి ఏటా సెప్టెంబరు 12న నిర్వహిస్తారు.
- **అంతర్జాతీయ ప్రోత్సాహక దినోత్సవం:** సమాజంలో తోటివారిని అభినందూ, వారిలో సానుకూల దృక్పథాన్ని నింపేందుకు ఈ రోజు.

### 2. చరిత్రలో ఈ రోజు (సెప్టెంబరు 12)

- **1992:** అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి ఆఫ్రికన్-అమెరికన్ మహిళగా మే సి. జెమిసన్ స్పేస్ షటిల్ 'ఎండేవర్' ద్వారా చరిత్ర సృష్టించారు.
- **1913:** ఒలింపిక్స్‌లో నాలుగు బంగారు పతకాలు సాధించిన సుప్రసిద్ధ అమెరికన్ అథ్లెట్ జెస్సీ ఓవెన్స్ జన్మదినం.

## ఇంట్లో గ్యాస్ స్టవ్‌కు బదులుగా విద్యుత్ స్టవ్‌ను వాడితే..



- గణనీయంగా తగ్గిన శ్వాసకోశ సమస్యలు..
- విద్యుత్ స్టవ్ ప్రత్యామ్నాయమా.
- అందరికీ వీలయ్యేనా..
- వైద్యుల సూచనలు తప్ప పాటించ..

గ్యాస్ స్టవ్‌పై వంట చేయడం వల్ల ఇంట్లో వాయు కాలుష్యం పెరిగి శ్వాసకోశ సమస్యలు తీవ్రతరం అయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్యాస్ దహనం సమయంలో విడుదలయ్యే నైట్రోజన్ డయాక్సైడ్ వంటి కాలుష్యకారకాలు ఊపిరితిత్తులను చికాకుకు గురిచేస్తాయి. ఇప్పటికే ఆస్తమాతో బాధపడుతున్న వారికి ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

తాజాగా నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, గ్యాస్ స్టవ్‌కు బదులుగా విద్యుత్ ఇండక్షన్ స్టవ్‌ను ఉపయోగించడం వల్ల ఆస్తమా లక్షణాల్లో గణనీయమైన మెరుగుదల కనిపించింది. గ్యాస్ స్టవ్‌లను ఉపయోగించే ఇళ్లలో నివసించే, సరిగా నియంత్రణలో లేని ఆస్తమాతో బాధపడుతున్న 85 మంది పెద్దలు, పిల్లలను ఈ అధ్యయనంలో చేర్చారు. ఆస్తమా తీవ్రతను అంచనా వేయడానికి లక్షణాలు, రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం, అత్యవసర మందుల వినియోగం వంటి అంశాలతో కూడిన ప్రామాణిక ప్రశ్నావళిని ఉపయోగించారు.